క్లుప్తంగా

ఆదిత్యుని సన్నిధిలో మెప్మా డైరెక్టర్



విజయలక్ష్మికి ఆదిత్యుని జ్ఞాపికను అందజేస్తున్న అర్చకుడు సాందీప్‌శర్మ

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారిని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) రాష్ట్ర డైరెక్టర్ వి.విజయలక్ష్మి బుధవారం దర్శించుకున్నారు. ఆమెకు అర్చకులు, అధికారులు ప్రత్యేక స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. అనంతరం వేదాశీర్వచనాన్ని అందించి.. తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ విశిష్టతను ఆలయ అర్చకులు ఇప్పిలి సాందీప్ శర్మ వివరించారు. ఆలయ జూనియర్ అసిస్టెంట్ బి.ఎస్.చక్రవర్తి ఉన్నారు.

అతిథి గృహాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



అతిథి గృహాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

శ్రీకాకుళం పాతబస్టాండ్: శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయం సమీపంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జీలాని సమూన్ బుధవారం సందర్శించారు. అతిథుల కాటేజీలను, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. 17వ శతాబ్దపు డచ్ భవనాన్ని కూడా సందర్శించారు. ఆర్అండ్‌బీ అధికారుల అతిథిగృహానికి మరమ్మతులు చేసి సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పరిశీలనలో ఆర్అండ్‌బీ ఎస్ఈ జాన్ సుధాకర్, ఈఈ రవినాయక్, జీఈ పి.టి.రాజు ఉన్నారు.

మెరుగైన విద్య అందించాలి



పాఠశాలను సందర్శిస్తున్న నాగార్జునయాదవ్

ఎచ్చెర్ల: విద్యార్థులకు ప్రాథమిక దశనుంచే మెరుగైన విద్యను అందించాలని ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ యనమల నాగార్జునయాదవ్ తెలిపారు. లావేరు ప్రాథమిక పాఠశాలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలనూ అందిస్తుందన్నారు. ఉపాధ్యాయులు నూతన పద్ధతులను పాటించి మెరుగైన విద్యను అందించాలన్నారు. హెచ్ఎం జి.హేమ, ఎస్జీటీ శోభారాణి, సిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థికి అభినందన



విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలోని శ్రీవెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో ట్రిపుల్–ఈ విద్యార్థి చీపురు పవన్‌సాయిని పిన్సిపాల్ డాక్టర్ ఎస్‌సీవీ రమణ మూర్తినాయుడు, అధ్యాపకులు బుధవారం అభినందించారు. ఈ నెల 26, 27 తేదీల్లో విజయనగరం జేఎన్‌టీయూ గురజాడ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఎలక్ట్ టెక్ –2024 టెక్నికల్ ఫెస్ట్‌లో పవన్‌సాయి పాల్గొని, క్విజ్ ఐక్యూ ఈవెంట్‌లో ప్రథమ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

కలాం అవార్డు గ్రహీతకు సన్మానం



స్టీవెన్‌ను సత్కరిస్తున్న దృశ్యం

గార: శాలిహుండం పంచాయతీ కొంక్యానపేట గ్రామానికి చెందిన పాస్టర్ స్టీవెన్‌కు జాతీయ అబ్దుల్ కలాం అవార్డుకు ఎంపిక కావడంతో ఆయన్ను బుధవారం ఘనంగా సన్మానించారు. స్థానిక ప్రార్థనా మందిరంలో రాష్ట్ర నాటక అకాడమీ మెంబర్ ముంజేటి కృష్ణమూర్తి, సర్పంచ్ కొంక్యాన ఆదినారాయణలు దుశ్శాలువతో సన్మానించారు. గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ సంస్థ ఈ అవార్డుకు స్టీవెను ఎంపిక చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.

పరిశుభ్రత లేకుంటే సహించేది లేదు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): నగరంలో పారిశుద్ధ్యం లేకుంటే సహించేది లేదని శ్రీకాకుళం కార్పొరేషన్ కమిషనర్ తమీమ్ అన్సారియా అన్నారు. నగరంలోని గోవిందనగర్, జెడ్పీ, రిమ్స్ ఆస్పత్రిరోడ్లతో పాటు పలు ప్రాంతాల్లో బుధవారం పర్యటించి కాలువలు, చెత్తకుండీలను పరిశీలించారు. సుందర, శుభ్రమైన నగరంగా ఉండాలన్నదే తమ లక్ష్యమన్నారు. డీఈ రమణమూర్తి, ఎమినిటీ సెక్రటరీలు పాల్గొన్నారు.

మానవ మనుగడకు సైన్స్ దోహదం

సైన్స్‌తోనే మానవ మనుగడ సాధ్యమని వక్తలు అన్నారు. జాతీయ సైన్స్ డేను బుధవారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్ ఎఫెక్ట్ సృష్టికర్త సర్ సీవీ రామన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సైన్స్ ఉపాధ్యాయులను సత్కరించి గౌరవించారు. విద్యార్థులు పలు రకాల ప్రాజెక్టులతో ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు సైన్స్ గొప్పతనాన్ని వివరించారు. సైన్స్‌పై అవగాహన పెంచి మూఢ నమ్మకాలను సమాజం నుంచి దూరం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు సైన్స్‌పై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం న్యూకాలనీ: హయాతీనగరంలోని జ్యోతిబా పూలే ఏపీ రెసిడెన్షియల్ బాలికల ఆశ్రమ పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకల్లో ప్రిన్సిపాల్ జి.స్వరాజ్యలక్ష్మి, విద్యార్థినులు



శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నెల్లూరు విక్రమసింహపురి వర్సిటీ విశ్రాంత వీసీ ప్రొఫెసర్ వి.వీరయ్యను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ సూర్యచంద్ర, పక్కనే శంకర్‌నారాయణ కృష్ణారావు, సైన్స్ లెక్చరర్లు



శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం జీడీసీ మెన్ కాలేజీలో మాట్లాడుతున్న ఏయూ ఐపీఆర్ చైర్ ప్రొఫెసర్ హెచ్.పురుషోత్తం. పక్కనే ప్రిన్సిపాల్ సురేఖ



శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం న్యూ సెంట్రల్ స్కూల్‌లో సైన్స్ డే పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ బి.మల్లేశ్వరరావు, డైరెక్టర్లు శ్రీకాంత్, శ్రీదేవి



శ్రీకాకుళం న్యూకాలనీ: ఎన్టీఆర్‌ఎంహెచ్‌స్కూల్‌లో హెచ్ఎం సీహెచ్ దేవదత్తానంద్ తదితరులు



శ్రీకాకుళం న్యూకాలనీ: మహాలక్ష్మినగర్ కాలనీలోని శ్రీచైతన్య స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ కె.సూర్యచంద్ర. పక్కనే ఆర్ఐ రామినాయుడు, ప్రిన్సిపాల్ రాంప్రసాద్



శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ డే వేడుకల్లో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు



శ్రీకాకుళం న్యూకాలనీ: విశాఖ స్కూల్‌లో సైన్స్ ప్రాజెక్టులను అడిగి తెలుసుకుంటున్న చైర్మన్ కె.మధుసూదనరావు



శ్రీకాకుళం న్యూకాలనీ: కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో సీవీ రామన్ చిత్రపటానికి నివాళులస్తున్న ప్రిన్సిపాల్ శివశంకర్, అధ్యాపకులు



శ్రీకాకుళం న్యూకాలనీ: సంస్కార్ ఇంటర్నేషన్ స్కూల్‌లో సైన్స్ అరోరా కార్యక్రమంలో డాక్టర్ ట్రిపుల్ ఐటీ ప్రొఫెసర్ దశరథరావును సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ శ్రావ్య



శ్రీకాకుళం న్యూకాలనీ: వికాస్ స్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శనలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు హారికా ప్రసాద్, వి.జగన్నాథనాయుడు, స్కూల్ ఫౌండర్ కె.వేణుగోపాలరావు, కె.మురళీకృష్ణ



ఎచ్చెర్ల: లావేరు మండలం లక్ష్మీపురం పాఠశాలలో రామన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, నాయకులు



జి.సిగడాం: కేజీబీవీలో ప్రాజెక్టులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



ఎచ్చెర్ల క్యాంపస్: ముద్దాడపేట పాఠశాలలో ప్రాజెక్టులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



శ్రీకాకుళం రూరల్: కళ్లేపల్లి ప్రాథమిక పాఠశాలలో సైన్స్ ప్రదర్శనలో విద్యార్థులు



శ్రీకాకుళం రూరల్: సింగుపురంలోని క్రాంతి విద్యానికేతన్‌లో ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్టులు

అందరి అభిమానం చూరగొన్న వ్యక్తి రామశేషు

● విగ్రహావిష్కరణలో మంత్రి ధర్మాన ప్రసాదరావు



రామశేషు విగ్రహావిష్కరణలో మంత్రి ధర్మాన, ప్రజా ప్రతినిధులు

గార: అన్నివర్గాలను కలుపుకుంటూ, అందరి అభిమానం చూరగొన్న వ్యక్తి బరాటం రామశేషు అని రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. బుధవారం సాయంత్రం శ్రీకూర్మంలో రామశేషు జయంతోత్సవం సందర్భంగా ఆయన కాంస్య విగ్రహాన్ని మంత్రి ధర్మాన ఆవిష్కరించిన అనంతరం నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ అందవరపు బాలకృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి ధర్మాన మాట్లాడుతూ.. రామశేషు మరణం ఆవేదన కలిగించిందన్నారు. నన్ను ప్రేమించి, నా అంచనాలకు సరిపడా వ్యక్తిగా, నేను నమ్మిన వ్యక్తి రామశేషు అన్నారు. ప్రజాప్రతినిధిగా ఉంటూ అన్నివర్గాల చేత మెచ్చుకోదగ్గ వ్యక్తిత్వం రామశేషు సొంతమన్నారు. అయితే కొందరి పడని వారిలో అసూయ, కోపం ద్వేషంతో రామశేషు మనందరికీ దూరమయ్యారన్నారు. దారుణ ఘటనలకు పాల్పడేవారు, వికృతి నైజం ఉన్నవారు సమాజానికి క్రమక్రమంగా దూరమై తరువాత చింతించే పరిస్థితి వస్తుందన్నారు. ఎక్కడ హింస జరిగినా సమసమాజం అంగీకరించకూడదన్నారు. రాజకీయాల్లో, శ్రీకూర్మం అభివృద్ధిలో రామశేషు సరైన వ్యూహంతో అమలు చేసి విజయవంతం అయినారన్నారు. శ్రీకూర్మం లాంటి గ్రామంలో అన్నివిధాలా సమర్థుడు ఉంటే బాగుణ్ణు అనుకున్న సమయంలో రామశేషు దొరికాడని ఎంతో ఆనందించానన్నారు. అయితే అంతలోనే దూరమయ్యారని విచారం వ్యక్తం చేశారు. తనకంటే చాలా చిన్నవాడి విగ్రహాన్ని ఆవిష్కరించడం బాధగా ఉందన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని మంత్రి ధర్మాన అన్నారు. విగ్రహావిష్కరణలో రామశేషు తండ్రి నాగేశ్వరరావు, భార్య జయలక్ష్మి, తమ్ముడు శ్రీధర్, వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు, శ్రీకాకుళం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పైడిశెట్టి జయంతి, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, ఎంపీపీ గొండు రఘురామ్, రుప్ప దివ్య, మూకాళ్ల తాతబాబు, అంబటి శ్రీనివాసరావు, చిట్టి జనార్దనరావు, చల్ల రవికుమార్, కోణార్క్ శ్రీనివాసరావు, నాయకులు పీస గోపి, ముంజేటి కృష్ణమూర్తి, పీస శ్రీహరిరావు, వైస్ ఎంపీపీ బగ్గు అప్పారావు, కొయ్యాన నాగభూషణం, యాళ్ల నారాయణమూర్తి, గొండు జయరాం, జల్లు గౌరిపతినాయుడు, శిమ్మ ధర్మరాజు, స్థానిక సర్పంచ్ జి.అనిత, ఎంపీటీసీ సభ్యులు, రామశేషు యువసేన, అభిమానులు పాల్గొన్నారు.

జాతీయ పోటీల్లో శిరీషకు కాంస్యం



పతకంతో ముద్దాడ శిరీష

శ్రీకాకుళం న్యూకాలనీ: ప్రతిష్టాత్మక ఖేలో ఇండియా సీనియర్ నేషనల్స్ మహిళల ఉషూ చాంపియన్‌షిప్ పోటీల్లో శ్రీకాకుళం జిల్లాకు చెందిన ముద్దాడ శిరీష కాంస్య పతకంతో మెరిసింది. జార్ఖండ్‌లోని రాంచీ వేదికగా ఈనెల 24 నుంచి 27వ తేదీ వరకు జరిగిన పోటీల్లో శిరీష సీనియర్స్ మహిళల విభాగం 65 కేజీల కేటగిరీలో కాంస్య పతకం సాధించి శభాష్ అనిపించింది. శ్రీకాకుళం రూరల్ మండల పరిధిలోని సానివాడ గ్రామానికి చెందిన శిరీష కొన్నేళ్లగా అనేక రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో రాణిస్తు పతకాలు సాధిస్తూ గర్వకారణంగా నిలుస్తుంది

సమగ్ర ఓటర్ల జాబితా సిద్ధం



కొమరవానిపేట గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్‌డీసీ పద్మావతి

రణస్థలం: ఎచ్చెర్ల నియోజకవర్గంలోని 309 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన సమగ్ర ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తున్నామని ఎచ్చెర్ల నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.పద్మావతి తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎచ్చెర్ల నియోజకవర్గ స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించారు. గత నెల 22 ఓటర్ల జాబితా ప్రచురించిన తరువాత కొత్తగా మరో 1,320 మంది ఓటు హక్కు కోసం నమోదు చేయడం జరిగిందన్నారు. ఫారం –7, 8లను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఆమోదిస్తున్నామన్నారు. పక్కా ఆధారాలుంటేనే మరణించిన ఓటర్లు, డబుల్ ఎంట్రీ ఓట్లు తొలగిస్తామన్నారు. పోలింగ్ కేంద్రాల్లోని సదుపాయాల కల్పనపై అవగాహన కల్పించారు. కొచ్చెర్ల పంచాయతీ కొమరవానిపేట గ్రామంలో కొత్త పోలింగ్ కేంద్రం మంజూరు చేయాలని ఆ గ్రామస్తులు వినతి అందజేశారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని వివరించారు. సూపరింటెండెంట్ సత్యవతి, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ హేమసుందర్, ఆర్ఐలు వెంకటేష్, లింగరాజు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా కోసం ఉద్యమిస్తాం



జై భారత్ పార్టీ మ్యానిఫేస్టోను విడుదల చేస్తున్న ఆ పార్టీ చీఫ్ వి.వి.లక్ష్మీనారాయణ

శ్రీకాకుళం: రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధనకు నిరివ్రామంగా కృషి చేస్తామని జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వి.వి.లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శ్రీకాకుళం నగరంలోని క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో బుధవారం పార్టీ మ్యానిఫెస్టో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కూలీల ఖర్చుకు సాయం అందిస్తామని, వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలుకు ప్రాధాన్యమిస్తామని వివరించారు. విభజన హామీల అమలులో భాగంగా వచ్చే నెల ఒకటో తారీఖున పలు విద్యార్థి సంఘాలు, పలు ప్రజా పోరాట సంఘాలు తలపెట్టిన ఛలో తాడేపల్లి కార్యక్రమానికి మద్దతు ఇస్తున్నట్టు చెప్పారు. రానున్న ఎన్నికల్లో తాను విశాఖపట్నం నుంచి పోటీ చేయాలని భావిస్తున్నట్టు తెలిపారు. అయితే లోక్‌సభకా లేదా శాసనసభకా అనేది పార్టీ నిర్ణయిస్తుందని చెప్పారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ, మహారాష్ట్రల్లోనూ పోటీ చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ ఉత్తరాంధ్ర కో–ఆర్డినేటర్ ఇంజరాపు జయదేవ్, అధికార ప్రతినిధి చౌదరి లక్ష్మణ్, శ్రీకాకుళం నియోజకవర్గ నాయకులు రాగోలు నాగశివ, పాతపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి బాలకృష్ణ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ సమావేశం రేపు

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా బార్ అసోసియేషన్ అత్యవసర సమావేశాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్టు అధ్యక్షుడు ఎన్ని సూర్యారావు, కార్యదర్శి పి.రాములు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. బార్ అసోసియేషన్ భవనంలో నిర్వహించనున్న సమావేశానికి సభ్యులు, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొనాలని కోరారు.

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

పీఎంపాలెం: చదువుకోవాల్సిన వయసులో దురలవాట్లకు బానిసైన ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడి.. కన్నవారికి కడుపు కోత మిగిల్చాడు. బుధవారం చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించి పీఎంపాలెం సీఐ రామకృష్ణ తెలిపిన వివరాలివీ.. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం దారపువానిపేటకు చెందిన దారపు అప్పారావు నగరానికి వలస వచ్చాడు. జీవీఎంసీ 7వ వార్డులోని వాంబేకాలనీ జీఎఫ్–6 లో కుటుంబంతో కలసి నివసిస్తున్నాడు. అతని కుమారుడు సాయికుమార్(17) ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. చదువు మీద ఆసక్తి లేకపోవడంతో సుమారు రెండు నెలల నుంచి అతను కళాశాలకు వెళ్లడం లేదు. మద్యం సేవించడం, ఆన్‌లైన్ గేమ్స్ ఆడటం తదితర చెడు అలవాట్లకు బానిసయ్యాడు. మానసిక అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. కాగా.. ఈ నెల 27న కుమారుడిని ఇంటివద్దనే ఉంచి అప్పారావు తన స్వగ్రామంలో జరుగుతున్న ఇంటి నిర్మాణపు పనులు చూసేందుకు భార్యతో కలసి వెళ్లాడు. జీవితం మీద విరక్తి చెందిన సాయికుమార్ బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకున్నాడు. ఇది గమనించిన స్థానికులు.. అప్పారావుకు ఫోన్‌లో తెలియజేశారు. సమాచారం అందుకున్న పోలీసులు విద్యార్థి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. అప్పారావు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలి



రిజస్ట్రార్‌తో సంతకం చేస్తున్న వైస్‌చాన్స్‌లర్ రజిని

ఎచ్చెర్ల క్యాంపస్: విద్యార్థుల అవసరాలను అనుగుణంగా గ్రంథాలయాన్ని తీర్చిదిద్దనున్నట్లు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ కేఆర్ రజిని అన్నారు. వర్సిటీ ప్రధాన గ్రంథాలయాన్ని బుధవారం వైస్‌చాన్సలర్ పరిశీలించారు. ఉద్యోగులు, విద్యార్థుల హాజరు పరిశీలించి, రిజిస్టార్‌లో సంతకం పెట్టారు. ఉద్యోగులు సమయపాలన పాటించకం పోవటం పట్ల ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. సమయపాలన పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రంథాలయంలో ఉద్యోగులకు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. విద్యార్థులకు అవసరమైన అకడమిక్, పోటీ పరీక్షల పుస్తకాలను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువుకునేలా వాతావరణం కల్పించాలని సిబ్బందికి సూచించారు. లైబ్రరీ పరిసరాలు సైతం మెరుగ్గా ఉండాలన్నారు.

టైలర్లకు సత్కారం



టైలర్లను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: టైలర్ల దినోత్సవాన్ని లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. క్లబ్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్ ఆధ్వర్యంలో దర్జీలను సన్మానించి గౌరవించారు. అనంతరం 30 మంది మధ్య తరగతి దర్జీలకు కత్తెర, టేపు,స్కేలు, వారికి నిత్యం అవసరమైన వస్తువుల్ని అందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మెంటార్ నటుకుల మోహన్, జోన్ చైర్‌పర్సన్ బాడాన దేవభూషణరావు, సెక్రటరీటీ శిల్లా మణి, సభ్యులు కామేష్, అందవరపు ప్రసాద్, ఈశ్వరరావు, టైలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.పాపారావు, ట్రెజరర్ రమణ మూర్తి, డి.ఎ.రావు, కోరాడ తిరుమల, కమల్, భారతి పాల్గొన్నారు.